# సైబర్ నేరాలకు చెక్.. బాధితులు సేఫ్

**రూ. 19.5 లక్షలు డిపాజిట్ చేస్తుండగా అడ్డుకున్న బ్యాంకు డిప్యూటీ మేనేజర్, సైబర్‌క్రైమ్ హెడ్ కానిస్టేబుల్**

**అభినందించిన సీపీ సీవీ ఆనంద్**



బ్యాంకు స్టాఫ్, హెడ్ కానిస్టేబుల్‌కు రివార్డు అందజేస్తున్న సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా ఇద్దరు బాధితులను కాపాడిన ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ సలేహా బేగం, సీసీఎస్ సైబర్ క్రైం హెడ్ కానిస్టేబుల్ ఫిరోజ్‌ను శుక్రవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో అభినందించారు. రెండు నేరాలకు సంబంధించి రూ.19.5 లక్షలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లకుండా వారిద్దరూ కాపాడారు.

☞ వారాసిగూడ నివాసి శ్రీనివాస్ ట్రేడింగ్ ఫ్రాడ్‌లో చిక్కుకొని.. నల్లకుంటలోని ఐసీఐసీఐ బ్యాంకులో రూ. 9 లక్షలు డిపాజిట్ చేయడంతో డిప్యూటీ మేనేజర్‌కు అనుమానం వచ్చింది. వెంటనే సైబర్‌క్రైమ్ హెడ్‌కానిస్టేబుల్ ఫిరోజ్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన బాధితుడితో మాట్లాడాడు. బాధితుడు ఇది వరకే రూ. 3 లక్షలు డిపాజిట్ చేసినట్లు తెలిపాడు. వెంటనే సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు చేయాలని, మిగతా సొమ్మును డిపాజిట్ చేయవద్దంటూ అవగాహన కల్పించారు.

☞ అడిక్‌మెట్‌కు చెందిన నవీన్‌కుమార్ డిజిటల్ అరెస్ట్ మోసంలో చిక్కుకున్నాడు. ఐసీఐసీఐ బ్యాంకులో రూ. 11.50 లక్షలు డిపాజిట్ చేసేందుకు వచ్చాడు. అతడిని గమనించిన డిప్యూటీ మేనేజర్.. అతడితో మాట్లాడింది. భయంతో ఉన్నట్లు గుర్తించి వెంటనే హెడ్‌కానిస్టేబుల్‌కు సమాచారమిచ్చింది. వెంటనే హెడ్ కానిస్టేబుల్ ఫిరోజ్ బాధితుడితో మాట్లాడాడు. 'సార్ మేం హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులం., మిమ్మల్ని మనీ లాండరింగ్ జరిగిందంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్న వాళ్లంతా నకిలీ పోలీసులు.. భయపడకండి.. మేము మీ వెంట ఉన్నాం.. మీరు మాత్రం బ్యాంకు ఖాతాలలో డబ్బులు డిపాజిట్ చేయవద్దు'.. అంటూ కౌన్సెలింగ్ ఇవ్వడంతో బాధితుడు తేరుకొని సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# నగరంలో వీసా గడువు ముగిసిన విదేశీయులు

**పోలీసుల అదుపులో నైజీరియన్ మహిళ, ఇద్దరు చిన్నారులు**

బండ్లగూడ, అక్టోబర్ 11: వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉంటున్న నైజీరియన్ మహిళ సహా ఆమె ఇద్దరు పిల్లలను రాజేంద్రనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. బండ్లగూడ సన్‌సిటీ, పీ అండ్ టీ కాలనీలో వీసా గడువు ముగిసిన తర్వాత కూడా కొంత మంది నైజీరియన్లు తమ దేశం పోకుండా అక్రమంగా ఇక్కడే ఉంటున్నారన్న సమాచారంతో శుక్రవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. అక్కడ ఉంటున్న విదేశీయుల పాస్‌పోర్టులు, వీసాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ఒక మహిళ తన ఇద్దరు చిన్నారులతో కలిసి వీసా గడువు ముగిసిన తర్వాత కూడా ఇక్కడే ఉంటున్న విషయం బయటపడింది. ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. ఇతర దేశాలకు చెందిన వారెవరైనా మీ ప్రాంతంలో అక్రమంగా ఉన్నా, మత్తు పదార్థాలు అమ్ముతున్నా, మరేదైనా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా స్థానికులు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా పోలీసులు కోరారు.

**అదనపు కట్నం వేధింపులు**

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 11: వివాహమైన ఆరు నెలలకే అదనపు కట్నం వేధింపులతో ఓ యువతి (సాఫ్ట్‌వేర్ ఉద్యోగిణి) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా, మూసాపేట మండలం, నందిపేటకు చెందిన రావుల బుచ్చిరెడ్డి, కవిత దంపతుల కూతురు రావుల సుప్రియా రెడ్డి (26) నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నది. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మారెడ్డిపల్లికి చెందిన మద్దూరు నారాయణరెడ్డి కుమారుడు రాఘవేందర్ రెడ్డి (30) నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ ఏడాది మార్చి 3న సుప్రియారెడ్డికి రాఘవేందర్‌రెడ్డితో వివాహం జరిగింది. పెండ్లి సమయంలో 25 తులాల బంగారం, రూ.20 లక్షల నగదును కట్నంగా రాఘవేందర్‌రెడ్డికి ఇచ్చారు. ఈ దంపతులు నగరంలోని షంషీగూడలో నివాసముంటూ.. ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో పలుమార్లు పెద్దలు వారిద్దరికీ సర్ధిచెప్పారు. ఊరిలో ఉన్న 3 ఎకరాల పొలం అదనపు కట్నంగా ఇవ్వాలని సుప్రియారెడ్డిని కొద్ది రోజులుగా భర్త రాఘవేందర్‌రెడ్డి వేధిస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆమె అకౌంట్‌లో ఉన్న డబ్బును భర్త అకౌంట్‌లోకి పంపించిన తర్వాత రాత్రి 11.30 గంటల సమయంలో సుప్రియారెడ్డి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు సుప్రియారెడ్డి తల్లిదండ్రులకు సమాచారమివ్వడంతో వారు షంషీగూడలోని కూతురు ఇంటికి చేరుకునే సరికి మృతి చెందింది. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆన్‌లైన్‌లో డిపాజిట్ చేస్తానంటూ మోసం

**బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

వెంగళరావునగర్, అక్టోబర్ 11: నగదు తీసుకొని.. ఆన్‌లైన్ ద్వారా డిపాజిట్ చేస్తానని నమ్మించి బురిడీ కొట్టించిన ఘటనపై మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడ జయప్రకాశ్‌నగర్‌కు చెందిన వి.రాజు(53) డ్రైవర్. గత నెల 23న మధురానగర్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న ఎస్‌బీఐ బ్యాంక్ ఏటీఎంలో రూ.20 వేల నగదును తన ఖాతాలో డిపాజిట్ చేసుకోవడానికి వెళ్లాడు. ఆ సమయంలో అక్కడున్న ఓ వ్యక్తి.. తనకు ఆ నగదు ఇస్తే.. ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేస్తానని రాజును నమ్మించాడు. దీంతో రాజు అతడికి డబ్బు ఇచ్చి.. తన బ్యాంకు ఖాతా నంబర్ కూడా చెప్పాడు. సదరు వ్యక్తి డబ్బు పంపించానంటూ చెప్పడంతో.. రాజు తన బ్యాంకు ఖాతాను చూసుకోగా.. డబ్బు జమ కాలేదు. వెంటనే సదరు వ్యక్తిని అడుగగా.. మెసేజ్ రావడానికి కొంత సమయం పడుతుందని చెప్పి.. అతడి ఫోన్ నంబర్ ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. డబ్బులు డిపాజిట్ కాకపోవడంతో బాధితుడు రాజు చాలాసార్లు ఫోన్ చేసినా నగదు తీసుకున్న వ్యక్తి నుంచి సమాధానం రాలేదు. మోసపోయినట్టు గ్రహించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ఇద్దరికి గాయాలు**



శామీర్‌పేట, అక్టోబర్ 11: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. యూనిక్ బయోటెక్ కంపెనీకి చెందిన వాహనం నగరం నుంచి తుర్కపల్లిలోని కంపెనీకి ఉద్యోగులను తీసుకొని వస్తున్నది. తుర్కపల్లి సమీపంలో ఎదురుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగంలో కూర్చున్న బేగంపేటకు చెందిన ఎవలిన్(31) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉరేసుకుని బాలిక మృతి

శామీర్‌పేట, అక్టోబర్ 11: ఉరేసుకుని ఓ బాలిక మృతి చెందింది. ఈ ఘటన తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఉప్పర్‌పల్లిలో ఓ కుటుంబం కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. ఆ కుటుంబంలోని (12) ఏండ్ల బాలిక ఇంట్లో ఉరేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటనపై స్థానికులు, బాధిత కుటుంబీకులు పోలీసులకు సమాచారమిచ్చారు. బాలిక మృతికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

వెంగళరావునగర్, అక్టోబర్ 11: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. ఈ ఘటన ఎస్‌ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బీకేగూడ బాలయ్యనగర్‌లో నివాసముంటున్న ఎం.రోస్లీన్ గత నెల 27న తన ఇంటికి తాళం వేసి వనస్థలిపురంలోని తల్లిదండ్రుల వద్దకు వెళ్లారు. తిరిగి గురువారం ఇంటికి వచ్చారు. తలుపులకు వేసిన తాళం పగులగొట్టి ఉండటంతో అనుమానంతో లోపలికి వెళ్లి చూశారు. ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందరగా కనిపించాయి. బీరువాలో దాచిన నాలుగున్నర తులాల బంగారు నగలు, హ్యాండ్ బ్యాగ్‌లో దాచిన రూ.50 వేల నగదు కనిపించలేదు. దీంతో బాధితురాలు ఎస్‌ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అమీర్‌పేటలో సెల్‌ఫోన్ స్నాచింగ్

వెంగళరావునగర్, అక్టోబర్ 11: బస్టాపులో నిలబడి ఉన్న ప్రయాణికుడి సెల్‌ఫోన్‌ను దొంగలు లాక్కొని పారిపోయారు. ఈ ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బీకే గూడకు చెందిన అవినాశ్ సైట్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 9వ తేదీన కొత్తగూడెం నుంచి బస్సులో వచ్చి.. అమీర్‌పేట మైత్రీవనం వద్ద దిగాడు. తనను పికప్ చేసుకోవాలని స్నేహితుడు భరత్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. అతడి మిత్రుడి కోసం ఎదురు చూస్తుండగా.. స్కూటీపై వచ్చిన ఇద్దరు దొంగలు.. రోడ్డుపై నిలబడి ఉన్న అవినాశ్ చేతిలోని ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. బాధితుడు అవినాశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దరాప్తు చేస్తున్నారు.

## కస్టమర్‌గా వచ్చి.. సెల్‌ఫోన్ చోరీ

హిమాయత్‌నగర్, అక్టోబర్11: కస్టమర్‌గా వచ్చిన ఓ వ్యక్తి సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లాడు. ఈ ఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో శుక్రవారం జరిగింది. డీఎస్సై వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌గూడలోని క్రోమో షోరూమ్‌కు సెల్‌ఫోన్ కొనుగోలు కోసం వచ్చిన ఓ వ్యక్తి.. డిస్‌ప్లేలో పెట్టిన రూ.25వేల విలువైన సెల్‌ఫోన్‌ను చూస్తున్నట్టు నటించి ఎత్తుకెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత నిర్వాహకులు చూడగా.. డిస్‌ప్లేలో పెట్టిన సెల్‌ఫోన్ కనిపించలేదు. అంతకు ముందు ఫోన్ కొనుగోలు కోసం వచ్చిన వ్యక్తి దొంగిలించినట్లు గుర్తించి.. షోరూం మేనేజర్ శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్సై తెలిపారు.

## దేవత పూజలో జంతు బలా!

**వరంగల్ వాసి ఫిర్యాదు.. పూజారిపై కేసు**

ఘట్‌కేసర్, అక్టోబర్ 11: పూజారిపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. కొండాపూర్‌లో అఘోర కాళీమాత దేవాలయ నిర్మాణ సమయం (2021 నవంబర్)లో జరిగిన కార్యక్రమాల్లో పూజారి రాజ మేకను కోసి.. కాళీ మాతకు అభిషేకం చేసిన కార్యక్రమాన్ని వీడియో తీసి.. ఇన్‌స్టా గ్రామ్‌లో పోస్టు చేశాడు. అది చూసిన వరంగల్‌కు చెందిన అనిల్ కుమార్.. దేవత పూజలో జంతువును బలి ఇచ్చిన పూజారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చాదర్‌ఘాట్ బ్రిడ్జి పైనుంచి దూకి మహిళ ఆత్మహత్య

కాచిగూడ, అక్టోబర్ 11: అనుమానాస్పద స్థితిలో చాదర్‌ఘాట్ బ్రిడ్జి పైనుంచి దూకి గుర్తు తెలియని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ కథనం ప్రకారం.. సుమారు (42) ఏండ్ల వయసున్న ఓ మహిళ శుక్రవారం చాదర్‌ఘాట్ పెద్ద బ్రిడ్జిపై కూర్చొని.. కిందకు దూకింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ ఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతురాలి ఒంటిపై నీలి రంగు కుర్తా, పైజమా ఉన్నదని, ఎత్తు 5.1 అడుగులు ఉన్నట్టు తెలిపారు. ఆమె వివరాలు తెలిస్తే 8712660540, 8712660542లో సంప్రదించాలని కోరారు. ఈ కేసును కాచిగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఇది హత్యా..? ఆత్మహత్యా..? అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు అడ్మిన్ ఎస్ఐ తెలిపారు.



# కిరాణా దుకాణంలో దొంగతనం

**రూ.5.23లక్షల నగదు సహా సామగ్రి చోరీ**

కీసర, అక్టోబర్ 11: కిరాణా దుకాణంలో దొంగలు పడి రూ.5.23 లక్షల నగదు, సామగ్రి ఎత్తుకెళ్లారు. ఈ ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కీసర మండల కేంద్రంలో అలీ కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి దుకాణం మూసి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో దొంగలు షట్టర్ తాళాలు పగులగొట్టి, దుకాణంలోకి ప్రవేశించారు. సుమారు రూ. 4 లక్షల విలువజేసే సామగ్రితో పాటు రూ.5.23 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం దుకాణం వద్దకు వచ్చిన యాజమాని అలీకి షట్టర్ తాళాలు పగులగొట్టి కనిపించాయి. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. దుండగులు కిరాణా దుకాణంలో ఉన్న సీసీ కెమెరాలను కూడా పగులగొట్టారు. చిట్టి ఎత్తగా వచ్చిన డబ్బును కిరాణా దుకాణంలో దాచినట్టు యాజమాని అలీ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మృతదేహం లభ్యం

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 11: ఎర్రకుంట చెరువులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నరేందర్ వివరాల ప్రకారం.. శ్రీరామ్ కాలనీకి చెందిన అన్నం శ్రావణ్ శుక్రవారం ఎర్రకుంట చెరువు మీదుగా వెళ్తుండగా.. మృతదేహం తేలియాడుతున్న విషయాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహం కుళ్లిపోయి ఉంది. మద్యం మత్తులో మూత్ర విసర్జనకు వెళ్లి.. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వయస్సు 40– 45 ఏండ్లు ఉంటాయని, అతడు మూడు రోజుల కిందట చెరువులో పడి ఉంటాడని, ఆచూకీ తెలిసిన వారు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ 9490617459, 8712568230 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

మేడ్చల్, అక్టోబర్ 11: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దుండిగల్ మండలం బహుదూర్‌పల్లికి చెందిన నీలగిరి జగన్నాథ్ సాహూ మేడ్చల్ పీఎస్ పరిధిలో ఉన్న మెయిల్ కంపెనీలో పని చేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం కంపెనీ నుంచి తన ద్విచక్ర వాహనంపై బహుదూర్‌పల్లి వెళ్తుండగా.. వీఆర్‌ఎల్ ఆర్ఎంసీ కంపెనీ వద్ద డీసీఎం వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో జగన్నాథ్ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. తలకు హెల్మెట్ ఉన్నా ప్రాణాలు కాపాడలేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

**మరో ప్రమాదంలో..**

మేడ్చల్, అక్టోబర్ 11: రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డబిల్‌పూర్‌లో శుక్రవారం జరిగింది. దాదాపు (35) ఏండ్ల వయసున్న ఓ వ్యక్తి డబిల్‌పూర్ మీదుగా నడుచుకుంటూ వెళ్తుండగా.. గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో అగ్నిప్రమాదం

బొల్లారం, అక్టోబర్ 11: ప్రమాదవశాత్తు ఓ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. బోయిన్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. మనోవికాస్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో గురువారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. అపార్ట్‌మెంట్ సెల్లార్ నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించడంతో అపార్ట్‌మెంట్ వాసులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో సెల్లార్‌లో పార్కు చేసిన ఎలక్ట్రిక్ వాహనం, మరో నాలుగు ద్విచక్ర వాహనాలు, సైకిళ్లు, ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. పొగ రావడం గమనించిన అపార్ట్‌మెంట్ వాసులు అప్రమత్తం కావడంతో ప్రాణ నష్టం జరుగలేదు. సెల్లార్‌లో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం చార్జింగ్ పెట్టడం వల్లే.. అందులో నుంచి మంటలు వెలువడి షార్ట్ సర్క్యూట్ జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చిక్కడపల్లి పోలీసులపై హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 11: ఓ కుటుంబాన్ని తీవ్ర వేధింపులకు గురి చేసిన చిక్కడపల్లి పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో భారత క్రిస్టియన్ కౌన్సిల్ బిషప్ భాస్కర్ ముల్కల ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన హెచ్‌ఆర్‌సీ ఆవరణలో మాట్లాడుతూ.. ఈ ఏడాది ఆగస్టు 31న ట్రస్ట్ అండ్ సొసైటీ గొడవ కేసులో చిక్కడపల్లి పోలీసులు ఒక వర్గానికి అనుకూలంగా ఉంటూ.. తప్పుడు కేసు నమోదు చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సెంట్రల్ జోన్ డీసీపీ, చిక్కడపల్లి ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, పోలీసులు కలిసి పాస్టర్ వీరాచారి కుమారుడు, అతడి భార్యను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి చిత్ర హింసలకు గురిచేయడాన్ని క్రైస్తవ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఇదిలా ఉండగా.. చట్ట వ్యతిరేకంగా హెబ్రోన్ సంస్థ బాధ్యతలను కడప జిల్లా ట్రస్ట్ సభ్యులు వందలాది మంది దాడిచేసి స్వాధీనం చేసుకున్న విషయంలో పూర్తి వీడియో ఆధారాలతో సెప్టెంబర్ 21న సీపీకి, డీసీపీలకు ఫిర్యాదు చేసినా.. కనీసం ట్రస్ట్ వారిపై పోలీసులు కేసు కూడా నమోదు చేయలేదని వాపోయారు. ప్రస్తుతం వీరాచారి సుప్రీం కోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ట్రస్ట్ సభ్యులు పోలీసు అధికారులను కలిసి నజరానా సమర్పించడంతో మిర్యాలగూడలో వ్యాపారం చేసుకుంటున్న వీరాచారి కుమారుడిని, డెంగ్యూ ఫీవర్‌తో బాధపడుతున్న అతడి భార్యను దౌర్జన్యంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి వేధింపులకు గురి చేస్తున్నారని, ఈ విషయంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు.

## వర్ష సూచన

సిటీబ్యూరో: ఆవర్తనం ప్రభావంతో గ్రేటర్‌లో శుక్రవారం సాయంత్రం పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వాన కురిసింది. కూకట్‌పల్లి, బాలాజీనగర్‌లో అత్యధికంగా 1.40 సెం.మీ, కుత్బుల్లాపూర్, జీడిమెట్లలో 1.15, హైదర్‌నగర్, గాయత్రీనగర్‌లో 1.13, అల్వాల్ టెలికాం కాలనీ, షాపూర్‌నగర్, మియాపూర్ తదితర ప్రాంతాల్లో 1.0 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రాగల మరో రెండు రోజులు గ్రేటర్‌లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు, మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు తెలిపారు.










నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PEST CONTROL**

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

**BUSINESS OFFER**

★No Investment! Genuine Easy Home Based Business Males & Females. SSC, 18 years above, Work from Home. Call: 9347664280. NT-PB

**OLD AGE HOME**

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక సమంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

**PLOT FOR SALE**

★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా|| గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-338776

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజ్, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★దసరా స్పెషల్ ఆఫర్... శ్రీశైలం మెయిన్ రోడ్‌లో కందుకూర్ టౌన్‌లో HMDA ప్లాట్లు, గేటెడ్ కమ్యూనిటీ, పోచారం దగ్గర HMDA ఓపెన్ ప్లాట్లు, ఆలేరు మెయిన్ రోడ్‌లో వీకెండ్ హోమ్స్ ప్లాట్లు కలవు. 7095344396. NT-335076

★దసరా స్పెషల్ ఆఫర్ : హై రిటర్న్ ఫామ్ ల్యాండ్ ప్లాట్స్ Free రిసార్ట్‌తో సాగర్ హైవే, RRRకి దగ్గరలో అమ్మకం. ప్లాట్ కొన్నవారికి దసరా గిఫ్ట్: 10 గ్రాముల గోల్డ్ లేదా దుబాయ్ ట్రిప్ లేదా స్పెషల్ డిస్కౌంట్. ప్రాజెక్ట్ డైరెక్టర్: 9704735970. NT-331784

**PLOT FOR SALE**

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే||క||, ఆల్ డె||, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

**FARM LAND FOR SALE**

★NSP ఫామ్ ల్యాండ్ 800/- రూ. గజం 8,45,000/- రూ. 1064 గజాలు తీసుకుంటే 12 సం||లకు ఒక కోటి రూ. వస్తుంది. సంప్రదించండి: 9014561287. NT-98609

**FLAT FOR SALE**

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-338769

★Jeedimetla, TSIIC Colony, shapur Rd. New 2 & 3 BHK, 1000 - 1550 Sft. @ 5,500/- per Sft., Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-334818

★Sai Teja Challa Elite, Thukkuguda: E, W, N/F, 2&3 BHK (1150 & 1895 Sft.). 8008747444 / 9010047444. Dussehra Festival Offer, No GST & Ready to Move. NT-334831

**HOUSE FOR SALE**

★Yapral Near Durgamma Temple, Independent House, North Face, G+1, 135 Sq.yds., Fully Furnished, Negotiable. Cont: 9849606836, 9100278027. NT-334808

**WANTED**

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ: 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-338777

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

దసరా పండుగ శుభాకాంక్షలు
కొంపల్లి కౌంటి-3,
20 ఎకరాల HMDA
Approved Gated Community Plots
రుద్రారం గీతం యూనివర్శిటీ ప్రక్కన
20 ఎకరాల HMDA Approved Layout Plots Sale
దసరా ప్రత్యేక ఆఫర్ కలదు
Ph: 7330706060

**PLOT FOR SALE**

యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199

**WANTED**

★40 to 60 yrs. వారికి మాత్రమే, Real Estate రంగంలో భారతదేశంలోనే ప్రథమ స్థానంలోగల కార్పొరేషన్ కంపెనీలో మేనేజర్స్ కావలెను. నెలకు 2 Lkh. G.V.Reddy: 9491337309. NT-335083

**CHANGE OF NAME**

★I, DECHINENI UMA, W/o. Dechineni Rajender Rao, R/o. H.No. 2-25, BC Colony 2, Kondanagula, Nagarkurnool Dist., TS-509 401. Change My Name from M.UPENDRAMMA, D/o. Marru Pattbhiramaiah, to DECHINENI UMA, W/o. Dechineni Rajender Rao for all purposes. NT-338794

★I, KORIPALLY RAKESH REDDY, Resident of H.No. 20, Kushal Serene, Devaryamjal, RR District-500 014, have Changed My Minor Son's Name from KORIPALLY ABHI JAI REDDY to KORIPALLY ABHIJAI REDDY. NT-Par

**CHANGE OF NAME & DOB**

★I, CHATTI SIVA BHAGYAM, W/o. Chatti Prahlad, R/o. H.No. 1-21-221/21, Road No. 9, Bank Colony, West Venkatapuram, Alwal Mandal, Medchal-Malkajgiri Dist., T.S. I have Changed My Name & DOB from CHATTI SIVA BHAGYAMMA (DOB: 15-06-1979) to CHATTI SIVA BHAGYAM (DOB: 02-10-1979). NT-338795

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన 'నమస్తే తెలంగాణ' క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | ఎల్.బి.నగర్, వనస్థలిపురం : 9182777209 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205